క్లుప్తంగా

నగరంలో స్వచ్ఛోత్సవం ర్యాలీ



నిజామాబాద్‌నాగారం: నగరంలో బుధవారం స్వచ్ఛోత్సవం ర్యాలీ(కాగడ ర్యాలీ)ని మేయర్ దండు నీతూకిరణ్ బుధవారం ప్రారంభించారు. నగరంలోని ప్రధాన రహదారులపై ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛోత్సవంలో మహిళలు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ 15వరకు కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రా, మెప్మా పీడీ రాములు, ఎంహెచ్ఓ సాజిద్‌అలీ, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, మెప్మా సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

సభలను జయప్రదం చేయండి



సిరికొండ: నిజామాబాద్‌లో ఏప్రిల్ 2న జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా జనరల్ కౌన్సిల్ సభలను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు కారల్ మార్క్స్ పిలుపునిచ్చారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో బుధవారం ఆయక కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. నాయకులు బాలయ్య , నిమ్మల భూమేష్, గులాం హుస్సేన్ , శివరాజు ఉన్నారు.

శాంతి కమిటీ సమావేశం



ఇందల్వాయి: పండుగల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో డిచ్‌పల్లి సీఐ మోహన్ బుధవారం శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. శ్రీరామ నవమి, రంజాన్ పండుగలను ప్రజలు స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్వేశాలకు దిగితే చర్యలు తీసుకుంటామని సీఐ సూచించారు. ఎస్సై నరేష్, శాంతి కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధిని కల్పించండి



నిజామాబాద్‌నాగారం: రాజీవ్ విద్యామిషన్‌కు సంబంధించి స్కూల్ యూనిఫామ్స్ కుట్టు పనిని మేరు కులస్తులకు ఇప్పించి, ఉపాధిని కల్పించాలని నిజామాబాద్ మేరుసంఘం నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం వారు జెడ్పీ చైర్మన్ విఠల్‌రావును కలిసి, వినతి పత్రం అందజేశారు. చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా విద్యాశాఖ అధికారికి సిఫారసు చేశారు. రాష్ట్ర మేరు ఫెడరేషన్ సాధన కమిటీ చైర్మన్ వెన్ను లింబాద్రి, జిల్లా కోశాధికారి కొట్టూర్ చంద్రకాంత్, ఏపూరి ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి




ఇందూరు(నిజామాబాద్ అర్బన్): పశు సంవర్ధక శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ వెటరినేరియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పారా వెటర్నరీ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, వీఎల్‌వో, గెజిటెడ్ సాధన, వీఏ టూ ఎల్ఎస్ఏ పదోన్నతులు ఇవ్వాలని కోరారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుద్దాల భాస్కర్, కార్యదర్శి మహేందర్, సభ్యులు శ్రీనివాస్ రావు, సాయిరాజ్, సురేశ్, తదితరులున్నారు.

నియామకపత్రం అందజేత

సుభాష్‌నగర్: బీజేవైఎం కంఠేశ్వర్ మండల అధ్యక్షుడిగా ఈడగొట్టి సాయికుమార్‌ను పార్టీ మండల అధ్యక్షుడు రోషన్‌లాల్ బోరా నియమించారు. ఈమేరకు బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సాయికుమార్‌కు నియామక పత్రం అందజేశారు. పార్టీ నాయకులు మేకల సాయిప్రవీణ్, అక్షయ్ పటేల్, సందీప్, ఇర్ఫాన్, విశాల్, సిసింద్రీ, తదితరులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి వేళాయే..



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం (ఇన్‌సెట్‌లో) ఆలయంలోని రాములవారి మూలవిరాట్



విద్యుత్ దీపాలకాంతుల్లో వెలిగిపోతున్న డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం

- నేడు శ్రీరామనవమి
- ముస్తాబైన ఖిల్లా రామాలయం

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): చారిత్రక ప్రసిద్ధి చెందిన డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబైంది. ఆలయంలో మార్చి22 నుంచి 30వరకు సీతారామ చంద్రస్వామి కల్యాణ, పట్టాభిషేక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నేడు రామనవమి రోజున ఉదయం 11గంటలకు శ్రీరామ జననము, మధ్యాహ్నం 12.01 గంటలకు సీతారామచంద్రస్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 15వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది. భక్తులకు బెల్లం పానకం, వడపప్పు, ప్రత్యేకంగా తయారు చేసిన లడ్డూలు అందించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం రాధకిష్టారెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, గ్రామపెద్దలు తెలిపారు.

ఖిల్లా రామాలయాన్ని పరిశీలించిన మేయర్

నిజామాబాద్ సిటీ: శ్రీ రామనవమి సందర్భంగా నగరంలోని ప్రాచీన ఖిల్లా రామాలయాన్ని బుధవారం మేయర్ నీతూకిరణ్ పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఆమె తెలిపారు. ఖిల్లా రామాలయానికి వెళ్లే దారిని గత ఐదు రోజులుగా మున్సిపల్ కార్మికులు శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూడా డైరెక్టర్ రాజేంద్రా ప్రసాద్, మున్సిపల్ ఎంహెచ్ ఓ సాజిద్ అలీ, శ్రీకాంత్ పాల్గొన్నారు.



నిజామాబాద్ ఖిల్లా రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న మేయర్ నీతూకిరణ్

అభివృద్ధిలో తెలంగాణ ముందంజ

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- పెద్దవాల్గోట్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం



గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ముందు వరుసలో ఉందని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో బుధవారం ఆయన శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్‌తో కలిసి 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పల్లె దవాఖానాను ప్రారంభించి, అంబేడ్కర్, జ్యోతిబాపూలే విగ్రహాలను ఆవిష్కరించారు. కొండూర్ గ్రామంలో గోదాం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణాలో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వీజీగౌడ్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ మంజుల, డీఎంహెచ్‌వో సుదర్శనం, జెడ్పీటీసీలు జగన్, మాన్‌సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సెర్ఫ్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): క్రమబద్ధీకరణతో సెర్ఫ్ ఉద్యోగుల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. సెర్ఫ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడటంతో బాజిరెడ్డి నివాసంలో బుధవారం సీఎం కేసీఆర్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి చిత్రపటాలకు ఉద్యోగులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెర్ఫ్ ఉద్యోగులకు జీవోనెంబర్ 11 ప్రకారం పే స్కేల్ మంజూరు, క్రమబద్ధీకరణ చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,974మందికి లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్, సెర్ఫ్ ఉద్యోగులు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సంస్థాగతంగా బలంగా ఉన్న పార్టీ బీఆర్‌ఎస్

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్
- సిరికొండలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

సిరికొండ: దేశంలోనే సంస్థాగతంగా బలంగా ఉన్న పార్టీ బీఆర్‌ఎస్ అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, పార్టీ జిల్లా ఇన్‌చార్జి బండ ప్రకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం 15 గ్రామాలకు సంబంధించిన పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 60 లక్షల సభ్యత్వం కలిగిన పార్టీ బీఆర్‌ఎస్ ఒక్కటేనన్నారు. మరోమారు ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు కుటుంబ సభ్యులతో కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని పాలనను రాష్ట్ర బీజేపీ నేతలు విమర్శిస్తుండగా.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పల్లెలకు అవార్డులు ప్రకటిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే అండ అని సీఎం కేసీఆర్ పేర్కొంటారని తెలిపారు. ఎమ్మెల్సీ వీజీగౌడ్, జెడ్పీటీసీలు జగన్, మాన్‌సింగ్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ మంజుల, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాజన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు



డిచ్‌పల్లి: నగర శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. అలాగే పాఠశాలలో ఇదివరకు నిర్వహించిన వివిధ పోటీల్లో, పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఉత్తమ బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు రామోజీరావు, తేజస్విని, ప్రిన్సిపాల్ నటరాజ్, చంద్రశేఖర్, రణధీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి యువతే కీలకం

- 'యూత్‌జోడో బూత్‌జోడో'ను విజయవంతం చేయాలి
- రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యులు రమేష్ బాబు



నగరంలో మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువకులే కీలకమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యుడు రమేష్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో బుధవారం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విఘ్నేష్‌యాదవ్ ఆధ్వర్యంలో 'యూత్‌జోడో బూత్‌జోడో' కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్‌లో ఐదుగురు యువకులను ఎంపిక చేయాలని, వారితో ఆ పోలింగ్ బూత్‌లోని యువకులను కాంగ్రెస్‌పార్టీ చేసిన పనులు, బీజేపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించాలని తెలిపారు.

పీఎం మోదీ దిష్టిబొమ్మ దహనం...

నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్ ఆధ్వర్యంలో, ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు జిల్లాకేంద్రంలో పీఎం నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ, పీఎం దిష్టిబొమ్మను దహనం చేసినట్లు పార్టీ నేతలు తెలిపారు.యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామార్తి గోపి, రాష్ట్ర కార్యదర్శులు సుమన్, రవీంధర్, ప్రీతమ్, నరేష్, మధుసూదన్ తదితరులు ఉన్నారు.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మిస్తామని హామీనిచ్చి.. అమల్జేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజాపంథా మండల కార్యదర్శి దండు గంగమల్లు, జిల్లా నాయకులు చంద్రవు సాయాగౌడ్ విమర్శించారు. ఈమేరకు బుధవారం ప్రజాపంథా ఆధ్వర్యంలో మోపాల్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. సీఎం కేసీఆర్ సాక్షాత్తూ అసెంబ్లీలో ప్రకటించినా.. ఆ హామీ మాత్రం నెరవేరడంలేదన్నారు. నిరుపేదలు డప్పు గంగారాం, దండు మహేష్, చిన్నగంగమ్మ, మంద సుజాత,గాండ్ల సాయమ్మ, మంజుల,గోసంగి లింగవ్వ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

గుంతలమయంగా గంజ్ రోడ్డు



ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నగరంలోని కూరగాయల గంజ్ ప్రాంగణంలోని సీసీ రోడ్డు గుంతలు తేలింది. దీంతో వాహనాల్లో కూరగాయలు, సరుకులు తేవడానికి ఇబ్బందిగా మారిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ట్రాఫిక్‌జాం కూడా ఏర్పడుతోందని, గుంతలను పూడ్చాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: వాజిద్, ఏఈ, మున్సిపల్ కార్పొరేషన్

ఫోన్ నంబర్ : 7815957059

రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి



మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ మోహన్

ఇందల్వాయి: సొసైటీల్లో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్ పేర్కొన్నారు. మండలంలోని నల్లవెల్లి సహకార సంఘంలో బుధవారం మహాజన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మోహన్ మాట్లాడుతూ.. సొసైటీల్లోని రుణ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంఘం చేపట్టిన అభివృద్ధి పనులను, వ్యాపార లావాదేవీలను సీఈవో తేజగౌడ్ సభ్యులకు చదివి వినిపించారు. వైస్ చైర్మన్ రమేష్, క్యాషియర్ రాజన్న, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

నిజామాబాద్ సిటీ: సొసైటీలో రైతులు తీసుకున్న రుణాల్లో ఏకకాలంలో రూ. ఒక లక్ష మాఫీ చేయాలని సభ్యులు పాల్దా సొసైటీ మహాజన సభలో తీర్మానం చేశారు. రూరల్ మండలం పాల్దా గ్రామం సొసైటీ చైర్మన్ గాడి జితేందర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. తీవ్ర నష్టాల్లో ఉన్న సొసైటీని లాభాల బాటలోకి తీసుకువచ్చామని, అప్పటి సీఈవో సునీల్‌రెడ్డి సొసైటీ నిధులను అక్రమాలకు పాల్పడితే రూ. 70 లక్షలు రికవరీ చేశామని చైర్మన్ తెలిపారు. సొసైటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు



నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో చందర్‌నాయక్

డిచ్‌పల్లి: హరితహారం కోసం గ్రామ నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని సక్రమంగా నిర్వహించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఆర్‌డీవో, డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి చందర్‌నాయక్ హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం డిచ్‌పల్లి మండలం కమలాపూర్, మిట్టాపల్లి, మిట్టాపల్లి తండా, యానంపల్లి తండా, లింగసముద్రం, సాంపల్లి గ్రామాలను డీఆర్‌డీవో సందర్శించారు. ఆయా గ్రామాల్లో నర్సరీలు, మన ఊరు- మన బడి, తెలంగాణ క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ఈసారి మండలంలో హరితహారం కింద 4లక్షల 8వేలు మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, ఎంపీవో నిట్టు కిషన్‌రావు, ఏపీవో సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సుభాష్‌నగర్: కంటి వెలుగు వాహనాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని వాహనదారులు కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో కంటి వెలుగు కార్యక్రమం కోసం 70 కేంద్రాల్లో 70 వాహనాలు, వాహనదారులతో ఏర్పాటు చేశారన్నారు. వారికి ప్రతి నెల రూ.33 వేలు చెల్లించాలన్నారు. ఫిబ్రవరి నెల చార్జీలు ఇంకా రాలేదని బిల్లులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,750	వెండి (కిలో)	71,200
22 క్యారెట్స్	53,158		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	50	70
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	30	50	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	25	50	గోబిపువ్వు	20	40
పాలకూర	25	50	బీట్‌రూట్	20	40
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	25	50	చిక్కుడుకాయ	70	90
పుదీనా	30	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- జాక్ వైక్ చాప్టర్-4 - 10.15,4.10
బలగం -1.20,7.30 ఆరెంజ్(తెలుగు)-10.20
స్క్రీన్-2- ఆరెంజ్-తెలుగు-10.30,7.30
జాక్ వైక్ చాప్టర్-4 -1.20,10.25
రంగమార్తాండ-4.30
స్క్రీన్-3- దాస్ కా దమ్కీ - 10.30, 1.30, 4.30, 7.30, 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- జాన్‌విక్ చాప్టర్-4(తెలుగు), 12.00
జాన్ విక్ చాప్టర్-4(ఇంగ్లీష్), 3.30, 7.00, 10.30
స్క్రీన్-2 - రంగమార్తాండ-12.05
దాస్ కా దమ్కీ-3.20 ,10.00
జాన్ విక్ చాప్టర్-4 (తెలుగు)-6.30
స్క్రీన్-3- కోస్టి -(తెలుగు) -10.20,1.20
గీతసాక్షిగా -(తెలుగు),4.05
రంగమార్తాండ -(తెలుగు)7.00,10.15 స్క్రీన్-4- తు జాతి మే మక్కర్(హిందీ),1.05
బలగం-(తెలుగు),4.35,10.20
ఫజామ్..ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్,7.25

దేవి - దాస్ కా దమ్కీ
నటరాజ్ - కోస్టి (తెలుగు)
లలితామహల్ - రంగమార్తాండ
విజయ్ - బలగం

సంక్షిప్తం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం.

ఇందల్వాయి: మండలంలోని రూప్లానాయక్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ రమేష్ నాయక్, ఎంపీటీసీ లలిత ప్రారంభించారు. రోడ్డు పనులకు ఉపాధి హామీ నిధుల నుంచి రూ.15లక్షల నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు.

అక్రమ కట్టడం కూల్చివేత

నిజామాబాద్‌నాగారం:నగరంలోని శ్రీనగర్ కాలనీలో అక్రమంగా రోడ్డు కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన భవన కట్టడాన్ని మున్సిపల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం కూల్చివేశారు.అక్రమ కట్టడంపై ఫిర్యాదు రావడంతో అధికారులు పరిశీలించి, పోలీసు బందోబస్తు మధ్య కూల్చి వేశారు.

రక్తదాన శిబిరం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వాగ్దేవి డిగ్రీకళాశాలలో బుధవారం జాతీయ సేవ పతకం యూనిట్-1,2 ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వలంటీర్లు రక్తదానం చేశారు. ప్రోగ్రాం అధికారి రవీంద్రరావు, కళాశాల సెక్రటరీ సుజన్‌కుమార్ పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఉపసర్పంచ్ జగదీష్, అంగన్‌వాడీ టీచర్, సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప, బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు నృత్యాలు, ఆటపాటలతో ఆకట్టుకున్నారు. మంచిప్ప ఉప స ర్పంచ్ జగదీష్, హెచ్ఎంలు గోపాలచారి, శ్రీకాంత్, పీడీ అబ్బయ్య, వీడీసీ చైర్మన్ నవీన్, ఎస్ఎంసీ అధ్యక్షుడు మల్లేష్, నవీన్, సంగీత పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్, మోపాల్, నర్సింగ్‌పల్లి, సిర్‌పూర్, కులాస్‌పూర్ గ్రామాల్లో ఆయా కళాశాలల ఎన్ఎస్ఎస్ శిబిరాలు బుధవారం ఐదోరోజు కొనసాగాయి. మోపాల్, నర్సింగ్‌పల్లి గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. మోపాల్, సిర్‌పూర్, కంజర్, కులాస్‌పూర్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు శుభ్రం చేశారు.

'ఆయుష్మాన్ భారత్' సద్వినియోగం చేసుకోవాలి

సుభాష్‌నగర్: దేశంలోని పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్‌లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హిందూ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ధాత్రిక రమేష్ పేర్కొన్నారు. నగరంలోని అర్హులైన పేదలను గుర్తించి బుధవారం ధాత్రిక రమేష్, ఐటీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెల్ల రేషన్‌కార్డుతో ఆన్‌లైన్‌లో ఈ-కేవైసీ చేశారు. నేడు, రేపు కూడా ఈ-కేవైసీ చేపడుతామని వారు తెలిపారు.